వైభవంగా శ్రీరామ నవమి


ఖిల్లా రామాలయంలో దర్శనానికి క్యూ కట్టిన భక్తులు


ఇందల్వాయి రామాలయంలో భక్తుల సందడి.. (ఇన్‌సెట్‌లో) సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

- రామాలయాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించిన అర్చకులు
- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గల రామాలయాల్లో వేద మంత్రోచ్చరణల మధ్య సీతారాముల వారి కల్యాణం జరిపారు. ఉత్సవాలకు ఒకరోజు ముందుగానే ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసి, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు గ్రామాల్లో ఉత్సవ విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన ఖిల్లా రామాలయం, సుభాష్ నగర్ కోదండ రామాలయం, ఆర్యనగర్ రామాలయంలో భక్తుల జయజయ ధ్వానాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాముల వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి. ఖిల్లా రామాలయంలో శ్రీరాముడి కల్యాణం జరిపించిన మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మారయ్యగౌడ్ దంపతులు, మంచాల జ్ఞానేందర్ దంపతులు పూలదండలతో నృత్యాలు చేశారు.

పాల్గొన్న ప్రజాప్రతినిధులు..

నగరంలోని రామాలయాలలో జరిగిన సీతారామ కల్యాణ వేడుకల్లో ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎంపీ, ఎమ్మెల్యేలను సన్మానించారు. నగరంలోని పెద్ద రాంమందిరంలో రాముడు జన్మించిన ఘట్టాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ పాల్గొని, ఊయల ఊపుతూ భక్తి కీర్తనలు ఆలపించారు. అనంతరం రాం మఠం ఉత్తరాధికారి సీతారామచంద్రమూర్తి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. దేవాదాయశాఖ ఏసీ ఎస్ సుప్రియ, ఆలయ ఈవో వేణు, ఇందూరు బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఖిల్లా రామాలయంలో శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు నీటిని, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. గూపన్‌పల్లిలోని మహాలక్ష్మీ ఆలయంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూరల్ నియోజకవర్గంలోని పలు రామాలయాల్లో సీతారాముల కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జెడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



నర్సింగ్‌పల్లిలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు.. పాల్గొన్న సినీనిర్మాత దిల్‌రాజు


గుండారం గ్రామంలోని రామాలయంలో..


తాళ్లరామడుగు రామాలయంలో..






ఆర్యనగర్‌లోని రామాలయంలో.. రఘునాథ ఆలయంలో మేయర్ నీతూకిరణ్.. సుభాష్‌నగర్ రామాలయంలో పూజలు చేస్తున్న ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్.. ఆలయంలోని స్వామివార్ల విగ్రహాలు.. కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు






ఖిల్లా రామాలయం ఆవరణలో ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.. గుండారంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సన్మానం.. మాధవనగర్‌లో జెడ్పీచైర్మన్ విఠల్‌రావును సన్మానిస్తున్న నిర్వాహకులు.. బడా రాంమందిర్‌లో దోలారోహణం



ధర్పల్లిలో ఉత్సవ మూర్తులతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు.. కొండూర్ గ్రామంలో..


ఈస్ట్‌బ్యాంక్ కాలనీ రామాలయంలో అన్నదానం


ఖిల్లా రామాలయంలో మజ్జిగ పంపిణీ


పడకల్ గ్రామంలో..


భక్తులకు తాగునీటిని అందిస్తున్న నిర్వాహకులు

కొబ్బరికాయల గోవిందుడు



నిజామాబాద్ సిటీ: ప్రతి సంవత్సరం ఖిల్లా రామాలయంలో జరిగే శ్రీరామ నవమి వేడుకల్లో ఓ వ్యక్తి చేసే సేవను పలువురు అభినందిస్తున్నారు. నగరంలోని గాజుల్‌పేట్‌కు చెందిన గోవింద్ గతంలో మున్సిపల్ కార్పొరేషన్‌లో జవాన్‌గా పనిచేశాడు. గోవింద్ శ్రీ రాముడిపై భక్తితో ప్రతి సంవత్సరం ఖిల్లా రామాలయంలో జరిగే రామనవమి రోజున ఆలయానికి వచ్చే భక్తుల కొబ్బరి కాయలు కొడుతుంటాడు. బుధవారం ఆలయానికి వేలాది భక్తులు తరలిరాగా, భక్తుల కొబ్బరికాయలు అలుపెరగకుండా కొట్టాడు. ఇలా గత 30 సంవత్సరాలుగా నిరంతరంగా సేవ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బీజేపీ శ్రేణుల ప్రచారం


మైలారంలో ప్రచారం చేస్తున్న బీజేవైఎం నేతలు


రావుట్ల గ్రామంలో..

సిరికొండ: మండలంలో బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని బీజేపీ నాయకులు ప్రారంభించారు. రావుట్ల, మైలారం, పోత్నూర్ తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతు ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మేనిఫెస్టోపై అవగాహన కల్పించి, కరపత్రాలను పంచారు. నాయకులు రంజిత్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో వైద్య శిబిరం


వైద్యశిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని సీఎంసీలో బుధవారం సీఎస్ఐ మెదక్ డయాసిస్ సహకారంతో హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలున్న వారికి అద్దాలు ఉచితంగా అందజేశారు. వైద్యశిబిరాన్ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సందర్శించారు. గురువారం కూడా వైద్య శిబిరం కొనసాగుతుందని రోగులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. వైద్యులు జేమ్స్, భక్తసింగ్, వాసవి, సంధ్యారాణి, స్వరూప్ కుమార్, ఆసిఫ్, జవహర్ కెన్నడి, జయరాజ్ ఉన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

బోధన్: ప్రతి ఏడాది బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రతినిధులు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికలపై ఉన్న శ్రద్ధ ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్యపై లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచినా ఇప్పటి వరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించక పోవడం దారుణమని పేర్కొన్నారు. నాయకులు మహేశ్, విఘ్నేష్, ప్రశాంత్, రాజేశ్, విష్ణు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

నారాయణస్వామి ఆలయ ఉత్సవాలు ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రంలోని శేషసాయి లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో 61వ వార్షికోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో స్వస్తి పుణ్యాహవచనం, నవగ్రహ పూజ, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు లింబాద్రి, శ్రీనివాస్, గంగయ్య, రంజిత్, భూషణ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సిద్ధి వినాయక బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని గాయిత్రీనగర్ సిద్ధి, బుద్ధి సహిత వినాయక స్వామి ఆలయ 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు 19 నుంచి 21 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు మచ్చ చంటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం వినాయక స్వామి శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	76,600	వెండి (కిలో)	88,500
22 క్యారెట్స్	70,670		- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	60	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	45	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	45	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			- సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: గీతాంజలి మళ్లీ వచ్చింది-10.40 టిల్లు స్క్వేర్(తెలుగు)- 1.30, ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)- 4.20, 7.30
- స్క్రీన్-2: మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 11.00, గీతాంజలి మళ్లీ వచ్చింది (తెలుగు) - 1.30, 7.35 బడే మియా చోటే మియా(హిందీ)-4.30, 10.25
- స్క్రీన్-3: మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 1.40, 4.30, 7.40, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: మైదాన్ (హిందీ)- 9.15, ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)- 1.05, 10.30 టిల్లు స్క్వేర్(తెలుగు)- 4.30, 7.30
- స్క్రీన్-2: బడే మియా చోటే మియా- 10.00, 7.05, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ)- 1.30, గీతాంజలి మళ్లీ వచ్చింది - 4.05 బడే మియా చోటే మియా (3డీ హిందీ)- 10.35
- స్క్రీన్-3: లవ్‌గురు(తెలుగు)-10.15, 7.15, మంజుమ్మల్ బాయ్స్- 1.25, 4.20, గీతాంజలి మళ్లీ వచ్చింది -10.25
- స్క్రీన్-4: మైదాన్ (హిందీ)- 12.00, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 3.50, 6.35, లవ్ గురు (తెలుగు)-10.25

- దేవి: టిల్లు స్క్వేర్ (తెలుగు)
- నటరాజ్: బడే మియా చోటే మియా (హిందీ) - 11.00 6.00, మైదాన్ (హిందీ)- 2.00 6.00
- లలితామహల్: ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
- విజయ్: గీతాంజలి మళ్లీ వచ్చింది(తెలుగు)

ఘనంగా సాయిబాబా జన్మదినోత్సవం




నిజామాబాద్ రూరల్ మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయంలో బుధవారం బాబా జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సాయిబాబా ప్రతిమకు ప్రత్యేక అలంకరణ చేశారు. అలాగే భక్తులు ప్రత్యేక పూజలు, డోలారోహణం నిర్వహించారు.
–సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

క్లుప్తంగా

అగ్నిప్రమాదాలపై అవగాహన



ఖలీల్‌వాడి: నగరంలోని ఎల్లమ్మగుట్ట చౌరస్తా వద్ద మహిళలకు అగ్నిప్రమాదాల నివారణపై బుధవారం అగ్నిమాపకశాఖ అధికారి నర్సింగ్ రావు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిలెండర్‌లో మంటలు వస్తే ఎలా ఆర్పివేయాలో అవగాహన కల్పించారు. అలాగే మనోరమ హాస్పిటల్‌లో షార్ట్‌సర్క్యూట్ వస్తే ఎలా స్పందించాలి అనే అంశాల గురించి వివరించారు.

మాజీ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా జన్మదిన వేడుకలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ నీతూకిరణ్, నగర అధ్యక్షుడు సిర్పరాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. స్నేహసొసైటీలో మానసిక వికలాంగుల మధ్య గణేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. బస్టాండ్ వద్ద పార్టీ నాయకుడు సుజిత్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. నాయకులు ఫయాజుద్దీన్, సుదాం రవిచందర్, మురళి, ధర్మపురి, గాండ్ల లింగం, మహేష్, సత్యపాల్, చింతకాయల రాజు, ప్రసాద్, కరిపే రాజు, శంకర్, శివకుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు వార్డులకు చెందిన సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నగరంలో బుధవారం వారికి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఇండియా జైహింద్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఆల్ వర్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అధ్యక్షులు నరసింహచారీ, ప్రధాన కార్యదర్శి షేక్ షాబాద్, కోశాధికారి షేక్ కాసిం తదితరులు ఉన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహించొద్దు


నిజామాబాద్‌అర్బన్: వేసవి సెలవుల్లో ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలల నిర్వాహకులు తరగతులు నిర్వహించొద్దని, ఒకవేళ నిర్వహిస్తే విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు గణేష్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని, నిబంధనలు పాటించకుండ కొనసాగుతున్నాయన్నారు. సంఘ ప్రతినిధులు ఆజాద్, కటారి కార్తీక్, అభిలాష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ఎంపీ అభ్యర్థిగా సుమన్



నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ తరఫున కండెల సుమన్ పోటీచేయనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసి, ఎస్సీ, ఎస్టీ సమాజాన్ని అప్రమత్తం చేసి సమాయత్తం చేయడానికి ధర్మసమాజ్ పార్టీ సిద్ధపడిందని విశారదన్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా ధర్మ సమాజ్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు.

మునీర్ సంతాప సభ



ఖలీల్‌వాడి: నగరంలోని బహుజన కాలనీలో బుధవారం ఉద్యమ నాయకుడు సీపీఎం నగర కమిటీ సభ్యుడు మునీర్ హైమద్ సంతాప సభను పార్టీ నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ.. మునీర్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడారన్నారు. నగర కార్యదర్శి సూరి, సుజాత, విగ్నేష్, మహేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.